శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలి



మహేందర్ రెడ్డిని సన్మానిస్తున్న రాజుర గ్రామస్తులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 8 : రిటైర్మెంట్ తరువాత శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని ఇన్‌చార్జి డీఈఓ ఉదయ్ బాబు అన్నారు. రాజుర ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం ఆరుట్ల మహేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ పొందగా, ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో సుభాష్, గ్రామస్తులు దాదాజీ, గోపాల్, పాండు, వినోద్, వనిత, అరుణ్ తదితరులున్నారు.

తప్పును కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు

మాట్లాడుతున్న అజయ్ కుమార్

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 8 : ప్రభుత్వం తన తప్పును కప్పిపుచ్చుకునేందుకే ఆర్ఎంపీపై ఆరోపణలు చేస్తున్నట్లు ఆర్ఎంపీ పీఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. విద్యార్థిని శైలజకు ఆర్ఎంపీ వైద్యం చేయడంతోనే ప్రాణాపాయ స్థితికి చేరుకున్నదని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు వెంకటేశ్వర్ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించలేని ప్రభుత్వం, గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించే ఆర్ఎంపీలపై ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. శైలజ మృతిపై ప్రభుత్వానికి అనుమానాలు ఉంటే ప్రత్యేక కమిటీ వేసి, కారణాలను తెలుసుకోవాలి సూచించారు. శైలజ మృతదేహానికి రీ పోస్టుమార్టం చేపట్టి అసలైన నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

రెబ్బెన, డిసెంబర్ 8 : సింగరేణి ఉద్యోగులు ఆదాయ పన్ను శాఖ నిబంధన మేరకు తమ పాన్‌కార్డును ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ తెలిపారు. ఏరియాలో ఇప్పటి వరకు సుమారు 15 మంది ఉద్యోగులు అనుసంధానం చేసుకోలేదని పేర్కొన్నారు. జాప్యం వల్ల ఆదాయపన్ను నిబంధన ప్రకారం అదనంగా 20 శాతం జరిమానా విధించబడుతుందని తెలిపారు. పాన్‌కార్డు ఆధార్ లింక్ లేని వారు ఇంత వరకు ఐటీ రిటర్న్స్ కు దాఖలు చేసుకోలేదని పేర్కొన్నారు.

ఎస్‌బీఐ, యూబీఐ, కెనరా బ్యాంక్ ఖాతాలు తీసుకోవాలి

సింగరేణి ఉద్యోగులు ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకుల్లో ఖాతాలు తీసుకోవాలని జీఎం శ్రీనివాస్ తెలిపారు. వీటిలో ఖాతా ఉంటే రూ.కోటి ప్రమాద బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం ఆయా బ్యాంకులతో ఒప్పందం చేసుకున్నదని తెలిపారు.

క్వార్టర్లు ఖాళీ చేయాలి

బెల్లంపల్లి ఏరియా గోలేటి, మదారం టౌన్‌షిప్‌లోని సింగరేణి క్వార్టర్లలో అక్రమంగా నివాసం ఉంటున్న వారు ఖాళీ చేయాలని జీఎం తెలిపారు. డీ-టైప్, ఎస్‌డీ-టైప్ క్వార్టర్లలో కొందరు అక్రమంగా నివాసం ఉంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఆ క్వార్టర్లు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నరని తెలిపారు. అక్రమంగా నివాసం ఉండే వారికి ప్రమాదం జరిగితే సింగరేణి సంస్థ బాధ్యత వహించదని పేర్కొన్నారు.

ఆత్మరక్షణ కోసం కుంగ్‌ఫూ

రిబ్బన్ కట్ చేస్తున్న ప్రేమ్ చంద్

లక్షెట్టిపేట, డిసెంబర్ 8 : ఆత్మరక్షణ కోసం కుంగ్‌ఫూ, కరాటే ఎంతగానో ఉపయోగపడుతాయని లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్ అన్నారు. పట్టణంలోని గురునానక్ గార్డెన్స్‌లో ఆదివారం డ్రాగన్ స్కాగ్ ఫోర్త్‌మీట్ కుంగ్‌ఫూ, కరాటే పోటీలను ఆయన ప్రారంభించారు. చదువుతో పాటు క్రీడలు, కరాటే, కుంగ్‌ఫూలో కూడా ప్రతి పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం చాలా అవసరన్నారు. సుమారు 700 మంది విద్యార్థులు, 100 మంది శిక్షకులు పాల్గొన్నారు. మాస్టర్ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరీఫ్, దండేపల్లి మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పింగిళి రమేశ్, కౌన్సిలర్ సురేశ్ నాయక్, దండేపల్లి మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, అక్కల వెంకటేశ్వర్లు, రంజిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల స్టడీ టూర్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎఫ్ఆర్వో శ్రీనివాస్

జన్నారం, డిసెంబర్ 8 : జన్నారం అటవీ డివిజన్‌లోని ఇంధన్‌పెల్లి రేంజ్‌లో విద్యార్థులకు స్టడీ టూర్ నిర్వహించారు. మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాల విద్యార్థులకు అడవులపై ఎఫ్ఆర్వో కాం శ్రీనివాస్ అవగాహన కల్పించారు. రేంజ్ పరిధిలోని బేస్ క్యాంప్, గనిశెట్టి కుంట, మైసమ్మకుంట ప్రాంతాలపై వివరాలు తెలుసుకున్నారు. అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ తదితర విషయాలను రేంజ్ అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీశ్‌గౌడ్, సెక్షన్ అధికారి రవి, బీట్ అధికారి ముజీప్, సిబ్బంది ఉన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ

చెన్నూర్, డిసెంబర్ 8 : చెన్నూర్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వెన్నపురెడ్డి రవీందర్‌రెడ్డి, సలహాదారులుగా గొడిసెల బాపురెడ్డి, పోటు సత్యనారాయణ రెడ్డి, అధ్యక్షుడిగా సంతోషం గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఓడేటి బలరాంరెడ్డి, బండం రాజిరెడ్డి, గంగిరెడ్డి తిరుపతిరెడ్డి, వెన్నపురెడ్డి అనంతరెడ్డి, నాగుల సత్యనారాయణరెడ్డి, నాగుల బాపురెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శనిగరం శ్రీనివాస్‌రెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శిగా ములకల్ల తిరుపతిరెడ్డి, కార్యదర్శులుగా గోనే లక్ష్మీనారాయణరెడ్డి, వెన్నపురెడ్డి అనీల్‌రెడ్డి, రత్న భాస్కర్‌రెడ్డి, కామిడి జితేందర్‌రెడ్డి, చీర్ల సుదర్శన్‌రెడ్డి, సింగరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పందిళ్ల ప్రభాకర్‌రెడ్డి, అయిత రాజేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఓడేటి తిరుపతిరెడ్డి, కోశాధికారిగా రత్న సత్యనారాణరెడ్డి, సమన్వయకర్తగా రత్న లక్ష్మీనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు.

పోస్టర్ ఆవిష్కరణ

మంచిర్యాల (ఏసీసీ), డిసెంబర్ 8 : సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని బోరంపల్లిలో జనవరి 3న జరిపే 5వ జ్ఞాన జాతరకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోమాస రాజసమ్ములు, కొండగుర్ల మల్లేశ్, దాగం వొలి హైదర్, గోమాస రాజబాపు, జాడి రాజ సమ్ములు తదితరులు పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులు



ఆసిఫాబాద్ టౌన్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ ఇన్‌చార్జి ముస్తఫా

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

- 'గురుకుల బాట'లో అధ్వానంగా పరిస్థితి
- బీఆర్ఎస్వీ నేతలు చైతన్య, శ్రావణ్

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 8 : గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమడుతున్నదని బీఆర్ఎస్వీ నేత, 'గురుకుల బాట' మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి చెన్నమల్ల చైతన్య, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్ ఆరోపించారు. నస్పూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, డాక్టర్ రాజారమేశ్‌తో కలిసి మాట్లాడారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యందించేందుకు కేసీఆర్ హయాంలో వెయ్యి గురుకులాలు నెలకొల్పితే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్య నుంచి దూరం చేసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 11 నెలల్లో 48 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో మృతిచెందారని తెలిపారు. వాంకిడిలో విద్యార్థిని చనిపోతే వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెళితే పోలీసులతో అడ్డుకున్నారని, కనీసం మంత్రులు కూడా పరామర్శించకపోవడం బాధాకరమన్నారు. గురుకులాల సొసైటీ కార్యదర్శి వర్షిణి తన తీరు మార్చుకోవాలని సూచించారు. కేసీఆర్ తీసుకువచ్చిన గురుకులాలను నీరుగార్చేందుకు, కాంట్రాక్టర్ల నుంచి అవినీతికి పాల్పడాలనే ఉద్దేశ్యంతో ప్రజాప్రతినిధులు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను తీసుకువస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు గురుకులాల స్థితిగతులపై నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు జిల్లాలోని బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల నియోజకవర్గాల్లో 'గురుకుల బాట' కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. తమ పర్యటనలో గురుకులాల నిర్వహణ అధ్వానంగా కనిపించిందన్నారు. అడుగడుగునా అడ్డుంకుల మధ్య తమ పర్యటనలు కొనసాగినట్లు చెప్పారు. నాసిరకం సరుకులు, దుర్గంధంతో వంటశాల, మరుగుదొడ్లు ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం విజిత్‌రావు, డాక్టర్ రాజారమేశ్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేసీఆర్‌ను తిట్టడమే తప్ప, పాలనపై దృష్టిపెట్టలేదని ఆరోపించారు. పదేపదే అధికారులను బదిలీలు చేస్తుండడంతో పాలన గాడితప్పుతున్నదన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు కిరాయి చెల్లించని దుస్థితి నెలకొన్నదని సరుకులకు డబ్బు మంజూరు చేయడంలేదని ఆరోపించారు. కేసీఆర్ అంటే తెలంగాణ బ్రాండ్ అని, ఆయన ఆనవాళ్లు లేకుండా చేయాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధిచెబుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, వంగ తిరుపతి, బేర సత్యనారాయణ, పెరుమాళ్ల జనార్దన్, గుమ్మడి శ్రీనివాస్, అడ్లకొండ రవి గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, రఫీక్‌ఖాన్, గుంట జగ్గయ్య, సాజిద్, బండారి తిరుపతి, తిరుమల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యంతోనే విద్యార్థుల అవస్థలు

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 8 : రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే గురుకులాలు, వసతి గృహాల్లోని విద్యార్థులు అవస్థలు పడుతున్నారని బీఆర్ఎస్వీ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి ముస్తఫా ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థి విభాగం నేతృత్వంలో 'గురుకుల బాట' చేపట్టామన్నారు. జిల్లాలో 40పైచిలుకు గురుకులాలు, వసతి గృహాల్లో వారం పాటు సందర్శించినట్లు తెలిపారు. ఎక్కడ మూసినా అపరిశుభ్రత, నాణ్యతలేని భోజనమే దర్శనమిచ్చాయని ఆరోపించారు. విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఎంతోమంది విద్యార్థులు ఎలర్జీతో పాటు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన శైలజ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, 5 ఎకరాల ప్రభుత్వ భూమి, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ హైమద్, పార్టీ మాజీ అధ్యక్షుడు గంధం శ్రీనివాస్, బృందం సభ్యులు రాజ్ కుమార్, తాజ్, సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ శ్యామ్ రావు, మాజీ కౌన్సిలర్ మనోహర్, పట్టణాధ్యక్షుడు హైమద్ నాయకులు నిసార్, రవి, భీమేశ్, రాకేశ్, శైలేశ్, మహేశ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి మరో ఉద్యమం

- ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ

హాజీపూర్, డిసెంబర్ 8 : సమస్యల పరిష్కారం కోసం మరో ఉద్యమానికి జర్నలిస్టులంతా సిద్ధం కావాలని ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూ హెచ్-143 రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని హోటల్‌నార్త్ ఇన్‌లో ఆదివారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఎక్కడాలేని విధంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం రూ.10 కోట్లతో కార్పొరస్ ఫండ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పనిచేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం టీయూడబ్ల్యూ హెచ్-143 సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించి, పలువురు జర్నలిస్టులకు సభ్యత్వాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టంజు రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కన్వీనర్ దాసరి ఉమేశ్, కో-కన్వీనర్లు రేణికుంట్ల శ్రీనివాస్, చెట్ల రమేశ్, సీనియర్ జర్నలిస్ట్ మునీర్, నగేశ్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 8 : జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి మారుతి సాగర్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి అల్లం నారాయణ హాజరయ్యారు. సంఘం బలోపేతానికి మండలస్థాయి నుంచి కార్యవర్గాలను ఏర్పాటు చేసుకొని, జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రవి నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాడి హనుమయ్య, యోగానంద స్వామి, యూనియన్ నాయకులు దీకొండ సతీశ్, మసాడే సంతోష్, చిప్ప సురేశ్, రాజ్ కుమార్, ఖలీల్, తుకారం, రామస్వామి పాల్గొన్నారు.

గురుచరిత్ర ప్రవచనం ప్రారంభం

- 64 ఏండ్లుగా మేడి చెట్టుకిందే పారాయణం

చెన్నూర్ టౌన్, డిసెంబర్ 8 : చెన్నూర్ పట్టణంలోని అంబా అగస్త్యేశ్వరాలయం (శివాలయం)లో ఆదివారం గురుచరిత్ర ప్రవచనం ప్రారంభమైంది. యేటా మార్గశిర మాసంలో సప్తమి రోజున ప్రారంభించి, చతుర్దశి వరకు నిర్వహిస్తారు. దత్త పౌర్ణమి రోజున ముగించడం ఆనవాయితీగా వస్తున్నది. 8 నుంచి 14వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, అనంతరం మధ్యాహ్నం 1:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ వారంపాటు దత్తాత్రేయ (గురు) చరిత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. 15వ తేదీ ఆదివారం మార్గశిర శుద్ధ పౌర్ణమి ఉదయం 10 గంటల నుంచి వ్యాసపూజ, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. వేమారపు మహేశ్వర శర్మ ఈ దత్త చరిత్ర పారాయణం చేస్తున్నారు.

64 ఏళ్లుగా మేడి చెట్టు కింద పారాయణం

దత్తాత్రేయ జయంతి ముందు వారం నుంచి శివాలయంలోని మేడిచెట్టు కింద గురు చరిత్ర పారాయణం చేస్తారు. 82 ఏళ్లుగా ఉంటున్న ఈ చెట్టు కింద గురు చరిత్ర పారాయణం చేస్తుండడం ఆనవాయితీగా వస్తున్నది. గురు చరిత్రను దాదాపు 64 ఏళ్ల క్రితం నుంచి చదువుతుండగా, మొదట జక్కెపల్లి కృష్ణశాస్త్రి (శాస్త్రులు అయ్యగారు) ప్రారంభించారు. ఆయన మృతి చెందిన తర్వాత ఏడాది పాటు మల్లప్ప సత్యనారాయణ చెప్పారు. అనంతరం నుంచి వేమారపు మహేశ్వర్ గురు చరిత్ర పారాయణం చేస్తున్నారు.

శివాలయంలోని మేడిచెట్టు కింద గురుచరిత్ర పారాయణం చేస్తున్న మహేశ్వర్ శర్మ

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ భాస్కర్

ప్లాన్ ప్రకారమే వైద్యుడి ఇంట్లో చోరీ

వివరాలు వెల్లడించిన డీసీపీ భాస్కర్

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 8 : పక్కా ప్లాన్ ప్రకారమే మంచిర్యాల పట్టణానికి చెందిన వైద్యుడు విజయబాబు ఇంట్లో చోరీ జరిగిందని, 12 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని డీసీపీ భాస్కర్ తెలిపారు. మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏసీపీ ప్రకాశ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. విజయబాబు గత నెల 30న అర్ధరాత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓ హోటల్లో జరిగిన బర్త్‌డే వేడుకలకువెళ్లాడు. ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రూ.15.50 లక్షలు, 44 తులాల బంగారు నగలను దొంగలించినట్లు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించగా, ఏసీపీ ప్రకాశ్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, టెక్నికల్ ఆధారాలతో గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం మార్కెట్ ఏరియాలోని ముఖరాం చౌరస్తా వద్ద దుర్గం తిరుపతి, బామనాకర్ గణేశ్, ఎండీ నాజిల్/సోనూ, నాజిమ్ బాబా, అల్తాఫ్/ అజ్జు, సోహెల్‌ను పట్టుకున్నామన్నారు. వారిని విచారించగా, చోరీ చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. దొంగలించిన డబ్బు, బంగారాన్ని సమానంగా పంచుకున్నారని, వారి నుంచి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. నిందితులను కోర్టులో హాజరుపర్చి, జైలుకు తరలించామన్నారు. వీరిని పట్టుకున్న పట్టణ పోలీసులను డీసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ప్రమోద్, ఎస్ఐలు ప్రవీణ్, సనత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాబందుల స్థావరాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

పరిశీలిస్తూ.. నేర్చుకుంటూ

పెంచికల్‌పేట్, డిసెంబర్ 8 : సెంటర్ ఫర్ సెల్లార్, మాలిక్యూలర్ బయాలజీ హైదరాబాద్ విద్యాలయానికి చెందిన 20 మంది విద్యార్థులు పెంచికల్‌పేట్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఆదివారం పర్యటించారు. నందిగాం రాపుగుట్ట వద్ద అంతరించిపోతున్న రాబందుల జీవనశైలి విధానంపై ఎఫ్ఎస్వో జగన్మోహన్ గౌడ్ వివరించారు. ముందుగా అటవీ ప్రాంతంలో అడవుల పెంపకం, వన్యప్రాణుల సంరక్షణ, సంతతి అభివృద్ధి, సంరక్షణ చర్యలపై తెలిపారు. ఎఫ్‌బీవో సతీశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో షష్టి బోనాలు

తాండూర్ : బోనాల వద్ద పూజలు చేస్తున్న భక్తులు

తాండూర్, డిసెంబర్ 8 : మండలంలోని నగరం మల్లన్న ఆలయంలో షష్టి బోనాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని, ఆలయ ప్రాంగణంలో బోనాలు వండారు. అనంతరం బోనాలను ప్రత్యేకంగా అలంకరించి, ఒగ్గు పూజారులతో బండారి పూజలు చేయించారు. ఆ తర్వాత స్వామివారికి నైవేద్యం సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం కుటుంబ సభ్యులంతా కలిసి సామూహిక భోజనాలు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పంచాయతీ వారు ఏర్పాట్లు చేశారు.

మహిళ హత్య

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 8 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఓ మహిళ హత్య కలకలం రేపింది. మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోద్ రావు ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన తీగల భాగ్యలక్ష్మి (45), మిట్టపల్లి వీరస్వామి సహజీవనం చేస్తున్నారు. గతంలో వీరప్వామి భార్య, భాగ్యలక్ష్మి భర్త చనిపోయారు. ఈ క్రమంలో ఇద్దరు కలిసి సహజీవనం సాగిస్తూ మద్యం తాగి గొడవపడేవారు. ఆదివారం సాయంత్రం వీరస్వామి, భాగ్యలక్ష్మి మధ్య డబ్బు విషయంలో గొడవ జరిగింది. మాటా మాటా పెరగడంతో భాగ్యలక్ష్మిపై బండరాయితో దాడిచేశాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కాగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

14న జాతీయ లోక్ అదాలత్

చింతలమానేపల్లి, డిసెంబర్ 8 : సిర్పూర్ కోర్టులో 14వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని చింతలమానేపల్లి, బెజ్జూర్ ఎస్ఐలు నరేశ్, ప్రవీణ్‌కుమార్ ఆదివారం తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో క్రిమినల్ కేసులను గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్, సివిల్ ప్రీ లిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూతగాదాలు, వివాహ, కుటుంబ కేసులు, వాహన ప్రమాదాలు, చిట్‌ఫండ్, చెక్‌బౌన్స్ ఇతర కేసుల గురించి సిర్పూర్(టీ) కోర్టులో సంప్రదించాలని సూచించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

చింతలమానేపల్లి, డిసెంబర్ 8 : గూడెం గ్రామానికి చెందిన బోయిరే భీమయ్య బైకుపై చిత్తం వైపు వస్తుండగా, వెనుకాల నుంచి వస్తున్న మహారాష్ట్రకు చెందిన కారు ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ప్రైవేటు వాహనంలో దవాఖానకు తరలించారు. ఢీ కొట్టిన కారు డ్రైవర్ గమనించకుండానే కర్జవెల్లి వరకు రాగా, ఆ గ్రామానికి చెందిన కొందరు కారును వెంబడించి పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కారుతోపాటు, డ్రైవర్‌ను స్టేషన్‌కు తరలించారు. మండల కేంద్రానికి చెందిన రామగిరి వెంకటేశ్ బైక్‌పై నిత్యావసర సరుకులు తీసుకొని ఇంటికివెళ్తున్న క్రమంలో ఎస్సీ కాలనీ వద్ద కుక్క అడ్డురావడంతో అదుపు తప్పిపడ్డాడు. ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్‌గా మనోహర్

మంచిర్యాల (ఏసీసీ), డిసెంబర్ 8 : బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్‌గా వడ్డేపల్లి మనోహర్ నియమితులయ్యారు. ఈ మేరకు సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసు సురేశ్ ఆదివారం నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ.. బీసీలు సంఘటితంగా హక్కుల సాధన కోసం, రాజ్యాధికారం దిశగా పని చేయాలని సూచించారు. రంగు రాజేశం, పెట్టం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా విరాళాలు

భీమారం, డిసెంబర్ 8 : కోతుల సమస్య పరిష్కారం కోసం భీమారం యువత నిధి ఏర్పాటు చేయగా, పలు కాలనీవాసులు స్వచ్ఛందంగా విరాళాలు అందించారు. ఆదివారం ఆవుడం క్రాస్-1 కాలనీవాసులు రూ.8 వేలు, చౌదరి కాలనీవాసులు రూ.16,500 అందజేశారు. రాపెల్లి రాజన్న యాదవ్, జర్పుల రాజ్ కుమార్ నాయక్, గుడిమల్ల నరహరి, బెల్లంకొండ భరత్‌రెడ్డి, సురేశ్ రెడ్డి, కుమార్, దుర్గం లక్ష్మణ్, మడిపెద్ది సతీశ్, రామల్ల రాజ్‌కుమార్, నర్ర గౌతం రెడ్డి, పద్మనాభ రెడ్డి, పెడ్రి శ్రీనివాస్ తదితరులున్నారు.

రేపు మండలస్థాయి సీఎం కప్ పోటీలు

తాండూర్, డిసెంబర్ 8 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో మంగళవారం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తాండూర్ ఎంపీడీవో పీ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా 9వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9849998661, 98492 34865 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

విద్యా సామగ్రి పంపిణీ

బెల్లంపల్లి, డిసెంబర్ 8 : అర్పణం మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వయోజనులకు సంస్థ డైరెక్టర్ డీ అర్పణ్ విద్యాసామగ్రి పంపిణీ చేశారు. బెల్లంపల్లి, తాండూర్ మండలాల పరిధిలోని ఐదు కేంద్రాలకు అందజేశారు. కార్యక్రమంల